


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 4 మార్చి 2026 9 పేజీలు


# కొత్త పింఛన్లు మంజూరయ్యేనా !




సూర్య, కాల్వ శ్రీరాంపూర్

వృద్ధాప్యంలో వృద్ధులు సుఖంగా ఆనందంగా జీవించాలి అనుకుంటే వీళ్లకు బాధలు, దుఃఖాలు, కన్నీళ్లే మిగులుతున్నాయి. జీవితం అంతిమ క్షణంలో శ్రమ చేయలేక, కూలికి పోలేక, చేతిలో చిల్లిగవలేక బ్రతుకు భారమై బ్రతుకు నీడుస్తూ వస్తున్న వృద్ధులు కొత్త పింఛన్లు మంజూరు కాక వాటికోసం కండ్లకు కాయలు కాసే విధంగా ఎదురుచూస్తున్నారు. బ్రతుకు భద్రత లేక భయం గుప్పెట్లో జీవిస్తూ ఉన్నారు. ఈ పింఛన్లపై ఆధారపడి జీవించే వివిధ రకాల పింఛన్లదారులు 42 లక్షల మంది మన రాష్ట్రంలో ఉన్నారు. ఇంకా కొత్తగా రావాల్సిన పింఛన్లు అలాగే నిలిచిపోయాయి. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కొత్త పింఛన్లు మంజూరుకు మోక్షం కలగడం లేదు.



2లో

- కాయలు కాసేలా కొత్త పింఛను కోసం ఎదురుచూపు
- బ్రతుకు భద్రత లేక భయం గుప్పిట్లో వృద్ధులు
- పట్టించుకోని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు

డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై

## ప్రభుత్వ వైఖరి మారదా..!?

### - వ్యతిరేకిస్తున్న ప్రజా సంఘాలు, బిజెపి
### - కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల వైఖరి ఏంటి..?

సూర్య, హుజూరాబాద్

ప్రజల జీవనానికి, వాతావరణ కాలుష్యానికి, పర్యావర ణానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం మొగ్గు చూపడం పట్ల తమ ప్రాణాలంటే, ప్రజల ఆరోగ్య రక్షణ పట్ల ప్రభుత్వానికి సంబంధం లేదా..? అవసరం లేదా.. డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరి మారదా..! అంటూ ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహజంగా ప్రభుత్వాలు ప్రజలకు ఉద్యోగ అవకాశాలు, ఇతర ప్రయోజనాలు కలిగించడానికి అనేక పరిశ్రమలు స్థాపిస్తారు. కానీ ప్రజా ఆరోగ్యానికి, ప్రజల జీవనానికి, పర్యావరణానికి నష్టం వాటిల్లే డంపింగ్ యార్డ్ గణేష్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం తగదని ప్రజలు అంటున్నారు. 2లో







ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై

## సీఎం సమీక్షా సమావేశం

- హాజరైన కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో




కీ॥శే॥ చిక్కుళ్ళపల్లి గోపి గారు

SBI Chief Associate, Manair Branch, Mukarampura

జననం : 19-7-1970, మరణం : 21-2-2026

కార్యస్థలము :
మా స్వగృహము, ఇ.నెం. 3-7-815,
బ్యాంక్ కాలని, రోడ్ నెం.1,
మున్సిపల్ పార్క్ ఎదురుగా, కరీంనగర్.
సెల్ : 93472 90314, 63000 21315.

సహపంక్తి భోజనము : మ॥ 12-30ని॥లకు

పెద్దకర్మ

స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం॥ర ఫాల్గుణ శు॥ పంచమి
తేది 21-02-2026, శనివారం రోజున
మా తండ్రి గారైన చిక్కుళ్ళపల్లి గోపి గారు
పరమపదించినారని తెలుపుటకు చింతించుచున్నాము.
తేది 04-03-2026, బుధవారం రోజున
మ॥ 12-00 గం॥లకు పెద్ద కర్మ జరుగును
కావున తామెల్లరు విచ్చేసి
మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చ గలరని మనవి

ఇట్లు :
కుమారుడు : చిక్కుళ్ళపల్లి సాయి విఘ్నేష్
భార్య : చిక్కుళ్ళపల్లి కళావతి
కూతురు : చిక్కుళ్ళపల్లి మనస్విని
మరియు చిక్కుళ్ళపల్లి కుటుంబ సభ్యులు

# డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరి మారదా..!?

**(మొదటి పేజీ తరువాయి)**

హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని గణేష్ నగర్‌బిసిర్సపల్లిల మధ్య ఉండే గుట్టల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనికిగాను 22 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. డంపింగ్ యార్డ్‌లో హుజురాబాద్ జమ్మికుంట పరకాల హుస్నాబాద్ మున్సిపాలిటీలతోపాటు కరీంనగర్ వరంగల్ వర్ధన్నపేట సిద్దిపేట తదితర ప్రాంతాల నుండి చెత్తను తీసుకొని వచ్చి ఇక్కడ స్టోరేజీ చేసిన అనంతరం రీసైక్లింగ్ చేస్తారు. ఈ సందర్భంలోనే వాటినుండి కాడ్మియం, క్రోమియం లాంటి రసాయన పదార్థాలు వస్తాయని వీటివల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు రీసైక్లింగ్ వల్ల వచ్చే పొగతో వాతావరణ కాలుష్యం కాకుండా పరిసర ప్రాంతాల్లోని భూగర్భ కలుషితం అవుతాయని అంటున్నారు. ఈ ప్రాంత పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. అనేక నష్టాలు ఉండడంతో హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిర్స పల్లికి చెందిన సామాజికవేత్త, సాఫ్ట్వేర్ కంపెనీ సిటిఓ సబ్బని వెంకట్ స్పందించి దీనిపై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు వివరించారు. దీంతో ప్రజల ఆరోగ్యానికి నష్టం వాటిల్లే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దు కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వస్తానని హామీ ఇచ్చారు.

**- వ్యతిరేకిస్తున్న ప్రజా సంఘాలు, బిజెపి**

ప్రజా ఆరోగ్యానికి, వాతావరణానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై ప్రజాసంఘాల నాయకులు, బిజెపి నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి వినతి పత్రం అందజేశారు. బిజెపి సైతం ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండరాదని ఆరోపించడమే కాకుండా బిజెపి నాయకులు ర్యాలీ చేసి అధికారులకు వినతి పత్రం అందజేశారు.

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల వైఖరి...?**

భారీ స్థాయిలో గణేష్ నగర్ శివారులో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ పై అధికార కాంగ్రెస్ పార్టీ వైఖరి స్పష్టం చేయలేదు... అలాగే ప్రతిపక్ష పార్టీ అయినా బి ఆర్ ఎస్ పార్టీ వైఖరి ఏమిటో హుజురా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేయాల్సి ఉంది. ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై రాజకీయాల కతీతంగా అన్ని పార్టీల నాయకులు తమ వైఖరిని స్పష్టం చేస్తూ ప్రజలకు అండగా నిలవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## డంపింగ్ యార్డ్ ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



ప్రజలకు, వాతావరణానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ విషయంలో పునరాలోచన చేయాలని, ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అందరితో కలిసి ఆందోళన చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.

## ప్రభుత్వం పునరాలోచించాలి..

**- సామాజికవేత్త సబ్బని వెంకట్**

డంపింగ్ యార్డ్ వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాలు కాలుష్యం బారిన పడతాయని ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచిన చేయాలని సామాజికవేత్త సబ్బని వెంకట్ అన్నారు. భూగర్భ జలాలు, వాతావరణం పాడవడమే కాకుండా భవిష్యత్ తరాలు అనారోగ్య బారిన పడడం ఆందోళనకరమని ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని అన్నారు.

## రొంపికుంటలో ఘనంగా ఇఫ్తార్ విందు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని రొంపికుంట గ్రామ మజీద్ లో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మెహరాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విందు స్థానికంగా ఐక్యత, సహనానికి ప్రతీకగా నిలుస్తోంది. మంగళవారం జరిగిన ఇఫ్తార్ కార్యక్రమానికి రొంపికుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు జమీరుల్లా ఖాన్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. పండుగ ఆత్మను ప్రతిబింబం చేలా పరస్పర గౌరవంతో కార్యక్రమం సాగింది. మత భేదాలకు అతీతంగా సామాజిక సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పే విధంగా ఇఫ్తార్ విందు నిర్వహించ డం గ్రామంలో విశేషంగా నిలిచింది. ఈ విందులో కమాన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి. ముజాహిద్, సయ్యద్ నజీబ్, ఎండి. హైమద్ హుస్సేన్, అఫ్రోజ్ ఖాన్, అబ్రాజ్, ఇర్ఫాన్, అస్మత్, మోసిన్, షాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ బస్టాండ్ వద్ద హోలీ సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద మంగళవారం హోలీ పండుగ సందర్భంగా రంగుల సందడితో కళకళలాడింది. కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ హోలీ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. యువత అందరూ కలిసిమెలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా ఈ హోలీ వేడుకలను కొమ్ము శ్రీనివాస్ నిర్వహిస్తూ వస్తుండటం ప్రత్యేకంగా నిలు స్తోంది. సామాజిక ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో ప్రతి ఏడాది యువ తను ఒక వేదికపైకి తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పరం రంగులు చల్లి శుభాకాం క్షలు తెలుపుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు. కమాన్‌పూర్‌లో జరిగిన ఈ హోలీ సంబరాలు ఐక్యత, ఆనందానికి ప్రతీకగా నిలిచాయి.





## కల్వచర్లలో శ్రీ సత్యసాయి అఖండ ప్రేమ జ్యోతి యాత్ర

**- సాయి గాయత్రి పారాయణం స్మరణతో మంగళ హారతులతో ఘన స్వాగతం**

**- జ్యోతి రూపంలో సత్యసాయి బాబా వారే విచ్చేసినట్లు అనుభూతితో భక్తులు.**

**సూర్య, సెంటినరీ కాలనీ**

లోక కళ్యాణార్థం, గ్రామశుద్ధికై పుట్టపర్తి నుంచి బయలుదేరిన సత్యసాయి అఖండ ప్రేమ జ్యోతి యాత్ర పెద్దపల్లి చేరుకొని సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షులు బోనుకాల వెంకటస్వామి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కలవచర్ల సాయి నిలయం కు చేరుకుంది. కలవచర్ల సత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో సాయి గాయత్రి పారాయణం చేస్తూ పూర్ణ కుంభం తో ఘనస్వాగతం పలుకగా, అఖండ ప్రేమ జ్యోతి రూపంలో స్వామి వారే విచ్చేస్తున్నట్లు అనుభూతితో సాయి భక్త మహిళలతో పాటు పాల్గొన్న కలవచర్ల సర్పంచ్ దంపతులు రేండ్ల శారద-కుమారస్వామి మంగళహారతులతో ఎదురేగి జ్యోతిని దర్శించి, నమస్కరించుకుని, వారు ముందే వెంట తెచ్చుకున్న నూనె నింపి, వత్తితో ఉన్న ప్రమిదలను వెలిగించుకున్నారు. సాయి నిలయంలో సాయి గాయత్రి చెప్పుకుంటూ పారాయణంతో రావడం అద్భుతమని సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకట స్వామి తన్మయం పొంది మాట్లాడుతూ కలవచర్ల గ్రామం సాయిమయమై భగవాన్ సత్యసాయిబాబా వారి పరిపూర్ణ కరుణాకటాక్షాలు కల్వచర్లపై ఉండి గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, వారి పిల్లాపాపలతో చక్కగా ఉండాలని భగవాన్ బాబా ను వేడుకున్నారు. యాత్రలో భాగంగా 8వ కాలనీ సమితికి సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సేవాదళ్ సమన్వయకర్త హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు భాషా, బాలవికాస్ గురువు స్వరూప-భాస్కర్, గసిగంటి రాజయ్య, కాంటేవాడ బుగ్గాజీ, కొండ సమ్మయ్య, కోలేటి వెంకన్న, రాజ్యలక్ష్మి, కవిత, లత, అశ్విని, విజయ, మణిదీపిక-అన్వేష్, జయప్రద-శంకరయ్య, కొలిపాక సారయ్య, తోట ప్రసాద్, సూర్యాంష్, శ్రీమనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు మంజూరయ్యేనా!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వృద్ధాప్య పింఛన్ల కోసం కెసిఆర్ గవర్నమెంట్ లో గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకొని దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిన ఆ ప్రక్రియ అక్కడే ఆగిపోవడం పట్ల వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎలక్షన్ల ముందు ప్రకటన వస్తుందేమోనని ఆశపడి భంగపడ్డామని కనీసం ఫిబ్రవరి 23వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం వెలువ బడుతుందేమోనని ఆశ పడ్డప్పటికీ కనీసం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు రాకపోవడం పట్ల పింఛన్ల దారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ప్రతిపక్షాలు ఈ అంశంను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని వృద్ధులు వాపోతున్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై సీఎం సమీక్షా సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న "ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలుపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొని జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, కార్యక్రమాల సమన్వయం, లక్ష్యాల సాధనపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు.



## హోలీ... ఆనందకేళి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్కడ చూసినా రంగులు చల్లుకుంటూ చిన్న, పెద్దలు సందడి చేశారు. ఆనందం తో కేరింతలు వేశారు. దీనితో వీధులు అన్ని రంగులమయం అయ్యాయి.

## ఉత్సాహంగా హోలీ వేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో హోలీ వేడుకలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హోలీ పర్వదినాన్ని సాంప్రదాయబద్ధంగా రంగులు చల్లుకుంటూ వేడుకగా జరుపుకున్నారు బ్రదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద వందలాది మంది యువతీ యువకులు చిన్నారులు చేరుకొని సందడి చేశారు నిర్వాహకులు ఉచితంగా రంగులు ఇవ్వడమే కాకుండా స్పింకర్లతో వర్షాన్ని తలపించే విధంగా వేదిక ఏర్పాటు చేయడంతో వర్షం నీటికిందా తడుస్తూ హుషారైన డీజే పాటలకు యువతీ యువకులు చిన్నారులు ఆనందంగా నృత్యాలు చేశారు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్ తో పాటు సీఐ రామకృష్ణ యువతీ యువకులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# ఐకమత్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక హోలీ

**- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి**

**- ఉత్సాహంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతుల హోలీ సంబురాలు**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

సర్వ మానవ సౌభ్రాతృత్వానికి ఐక్యమత్యానికి ప్రతీక హోలీ పండుగ అని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. రంగుల పండుగ హోలీ వేడుకలు మంగళవారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. హోలీ పర్వది నాన్ని పురస్కరించుకుని పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి దంపతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానికులతో కలిసి ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. మున్సిపల్ ఆవరణలో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ హోలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదని, ఇది మనుషుల మధ్య మానవత్వాన్ని, ప్రేమానురాగాలను, ఆప్యాయతలను పంచుతూ సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించే గొప్ప సాంస్కృతిక వేడుక అని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ తమలోని చెడు లక్షణాలను వదిలించుకుని, మంచి గుణాలను అలవర్చు కుంటూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, సిరిసిల్ల పట్టణ ప్రజలందరికీ ఆమె హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలగకుండా, ప్రకృతికి అనుకూలమైన (ఎకో-ఫ్రెండ్లీ) రంగులనే వినియోగిస్తూ సంతోషంగా హోలీ నిర్వహించు కోవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. అనం తరం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల పుర ప్రముఖులకు, నాయకులకు, పట్టణ ప్రజలకు, అలాగే బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులం దరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల గోస పట్టించుకోరా?

**- శ్రీధర్ రావు**

**సూర్య తంగళ్ళపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ రైతుల కోసం పట్టించుకోరా అని బిజెపి తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. కాళేశ్వరం 11వ కాల్వ పనులు పూర్తి చేయాలని మండల కేంద్రంలో రైతులు చేస్తున్న నిరాహార దీక్షకు మంగళవారం బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ..రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. 11వ కాలువ పనులు పూర్తి చేసి మండలంలోని రైతుల పంట పొలాలకు నీళ్లు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు జిందం సంతోష్, ఇటికల మహేష్ రైతులు మిట్టపల్లి రామిరెడ్డి, మేకల సురేష్, మిట్టపల్లి మల్లారెడ్డి, నాగుసాని రాములు, పెంటల ముత్తయ్య, ఏరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హోలీ సంబరాలు

**సూర్య రుద్రంగి**



హోలీ పండగను పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామంలో చిన్నారులు, యువకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం రంగులతో హోలీ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుండే చిన్నారులు, యువకులు రంగులను వేసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# శివకళ్యాణ మహోత్సవాలకు ఘన ఏర్పాట్లు

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న శివకళ్యాణ మహోత్సవాలకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తున్నారు. యాగశాల ప్రత్యేక ఆకర్షణ ఆలయం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తూర్పు రాజ గోపురం ముందు ప్రత్యేకంగా యాగశాల నిర్మించారు. విద్యుత్ దీపాలతో ఆలయ ప్రాంగణం అలంకరించి, భక్తులకు తాగునీరు, కూర్చోవడానికి ఏర్పాట్లు, పార్కింగ్ వంటి సౌకర్యాలు సమకూర్చారు.

**- ఐదు రోజుల ప్రత్యేక పూజలు**

శ్రీ స్వామివారికి ఐదు రోజుల పాటు అర్చకులు ఏకాంతంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కళ్యాణ మహోత్సవం ఆలయ పార్కింగ్ ప్రదేశంలోని శివార్చన వేదిక వద్ద శాస్త్రోక్తంగా జరుగుతుంది.

**- రథోత్సవం వైభవం**

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే రథోత్సవం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ప్రతిష్ఠించి ఆలయ ప్రదక్షిణగా ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**- భక్తులకు ఆహ్వానం**

ఉత్సవాలు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడనున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున హాజరై శివకళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని దేవస్థానం అధికారులు కోరారు. ఈ మహోత్సవాలు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు భక్తులకు విశిష్ట అనుభూతిని కలిగించనున్నాయి.

# ఘనంగా హోలీ రంగుల కేళి సంబరాలు...

**- ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ...**

**గల్లీ గల్లీనా వాహనాలపై కేరింతలతో సందడి చేసిన యువత**

**సూర్య, ముస్తాబాద్**



మండలంతో పాటు పలు గ్రామంలో రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ వేడుకలను ఘనంగా జరిగాయి. యువత,పిల్లలు,పెద్దలు అన్న తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ,పూస్తూ ఆనందంగా రంగుల కేళిలో పాల్గొన్నారు. గల్లీ గల్లీనా వాహనాలపై కేరింతలతో తిరుగుతూ యువకులు పండుగ సందడిని మరింత ఉత్సాహంగా మార్చారు. ఇళ్ల ముందూ,దుకాణాల దగ్గరా రంగుల సందడి కనిపించింది. పాత విభేదాలను పక్కనబెట్టి స్నేహభావంతో అందరూ కలిసి హోలీ రంగుల కేళి పండగను ఆనందంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సంబరాలు ప్రశాంతంగా ముగిశాయి.

# ఐక్యతకు నిదర్శనం హోలీ పండుగ

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ప్రజలకు ప్రభుత్వ విప్ హోలీ శుభాకాంక్షలు**

**సూర్య, వేములవాడ**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం హోలీ వేడుకల్లో పాల్గొని, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందానికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీని జరుపుకుంటామని, కామదహనం, హోలీకా దహనం వెనుక ఉన్న పురాణ గాథలను ఆయన గుర్తుచేశారు. ప్రజలందరూ సురక్షితంగా, పర్యావరణ హితంగా రంగుల పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో నూతన డీఎస్పీ భేటీ

**సూర్య, వేములవాడ**



ఇటీవల వేములవాడ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా బదిలీపై వచ్చిన శ్రీనివాసులు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా డీఎస్పీకి అభినందనలు తెలియజేసి, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# మా వృద్ధాశ్రమం " వృద్ధులతో హోలీ సంబరాలు

**- వృద్ధులతో మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరితో కలిసి మంగళవారం హోలీ పండుగను ఆనందోత్సవాల నడుమ మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ జరుపుకున్నారు. అశేష అనుభవంతో నిండి పండిన వృద్ధులను హోలీ సంబరాలతో సంతోషపెట్టడానికి ఈ రంగుల హోలిని జరిపి వారి ఆనందాన్ని పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లుగారి నరసయ్య గౌడ్ అన్నారు. అందరి జీవితాలలో చేరగని సంతోషాన్ని సంతృప్తిని నింపే హోలీ పండుగగా నిలవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ ఇవ్వాలి

**- గుండా పరశురాములు డిమాండ్**

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుండా పరశురాములు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన గీత కార్మికులకు పెన్షన్ మంజూరు చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా హోలీ వేడుకలు





**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలో మంగళవారం నాడు హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని స్నేహితులు ఒకరి నొకరు రంగులు చల్లుకొని ఆనందంలో మునిగి తేలారు. చిన్నారులు సైతం గుంపులు గుంపులుగా ఒకచోట చేరి కేరింతలతో రంగులు చల్లుకున్నారు. దింతో పట్టణంలో పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ వేడుకల సందర్భంగా యువజన, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించుకుని ఒకరి నొకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజకీయ ప్రముఖుల ఇళ్లలోనూ తమ కుటుంబ సభ్యులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. రహదారిపై చిన్నారులు, యువత కేరింతలు కొడుతూ రంగులు చల్లుకోవడంతో ప్రధాన రహదారులు, వార్డులోని ఇళ్ల ఎదుట వాకిళ్లు రంగులను పులుముకున్నాయి. కాలనీల్లో, రహదారి పై అనేక మంది కుటుం బాలు తమ పిల్లలతో హోలీ వేడుకలను నిర్వహించున్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్‌లో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు, సిబ్బంది మధ్య వేడుకలు నిర్వహిం చారు. జిల్లా లోని మెట్పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురితో పాటు అన్ని మండలాలలో హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయ బద్ధంగా హోలీ వేడు కలను జరుపుకున్నారు.











### ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో

## మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### - కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన కోరుట్ల టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మౌనిక ప్రవీణ్

**సూర్య కోరుట్ల రూరల్**

నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలంలో మొగిలిపేట గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పాడి మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని మరణించిన కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించిన కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఇటీవల మల్లాపూర్ మండలంలో మొగిలిపేట గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తా పడి మరణించిన పెద్దిరెడ్డి గంగు, వైష్ణవి, సంపంగి సాయమ్మ,



మంగళారపు లలిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఎందుకంటే వారు నిరుపేద కుటుంబాలని రెక్క ఆడితే కానీ డొక్కాడని కుటుంబాలు అని, అలాగే రోజు కూలి పని చేసుకుని బ్రతుకుతున్న నిరుపేద కుటుంబాలని ప్రవీణ్ కుమార్ తెలిపినారు. కాబట్టి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్య మంత్రికి అలాగే జిల్లా మంత్రికి అన్ని విషయాలు తెలియజేసి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రవీణ్ కుమార్ కలెక్టర్‌ని విజ్ఞప్తి చేసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండి రఫీయోద్దీన్, మహాదేవ్,మాధవరెడ్డి,మారుతి, మరణించిన వారి కుటుంబ సభ్యులు ఎల్లయ్య,ధర్మరాజు,గంగు, పోషవ్వ, గంగాధర్, రమేష్, శృతి, స్వాతి, సంజన పాల్గొన్నారు.

## దూప దీప నైవేద్య సంఘ బలోపేతానికి కృషి చేస్తా

### - డిడిఎన్ రాష్ట్ర కన్వీనర్ నాగరాజు మహేంద్ర చార్య


**సూర్య పెగడపల్లి**

దూప దీప నైవేద్య సంఘ బలోపేతానికి కృషి చేస్తానని ధూప దీప నైవేద్య రాష్ట్ర కన్వీనర్ నాగరాజు మహేంద్ర చార్య అన్నారు. మండలం లోని బతికపల్లి గ్రామానికి చెందిన అర్చకులు నాగరాజు మహేంద్ర చార్య ను ఎన్నుకున్నట్లు అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ స్వామి తెలిపారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అర్చకుల సమావేశంలో సుమారు మూడు వందల మంది అర్చకులు సమావేశంలో పాల్గొనగా రాష్ట్ర కన్వీనర్ గా మహేంద్ర చార్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేంద్ర చార్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర కన్వీనర్‌గా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అర్చక ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సంక్షేమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి,కొండగట్టు ఆలయ పూర్వ అర్చకులు మారుతి స్వామి పాల్గొన్నారు.



## చికెన్ సెంటర్ షాప్‌కు 18,165/- కరెంట్ బిల్లు

**సూర్య సారంగాపూర్**




సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో కోనేరు ముందు చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న రమేష్ అనే వ్యక్తికి చెందిన షాప్‌కు ఫిబ్రవరి నెల కేటగిరి 2 విభాగంలో కరెంటు బిల్లు 18,165/- వచ్చినట్లు బాధితుడు తెలిపారు. తన చికెన్ సెంటర్ షాప్‌లో ఒక ఫ్యాన్ ఎప్పుడూ తిరుగుతుందని,ఒక బల్బు రాత్రి వేళ 2 గంటలు మాత్రమే వెలుగనున్నట్లు తెలిపారు. తాను చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నప్పటి నుండి ప్రతినెల నూటయాభై రూపాయల లోపు మాత్రమే బిల్లు వచ్చేదని,ఫిబ్రవరి నెలకు గాను 18 వేయిల ఒక వంద అరవై ఐదు రూపాయల బిల్లు రావడంతో ఆందోళనకు గురైనట్లు పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక లైన్మెన్ కు ఫిర్యాదు చేయగా ఎక్కడ తప్పు జరిగిందో చూసి సరి చేస్తామని విద్యుత్ సిబ్బంది తెలిపినట్లు రమేష్ పేర్కొన్నారు.

## ఫ్రెండ్స్ కల్చర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



ఫ్రెండ్స్ కల్చర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ,చిట్యాల అరుణ్, సోగాల అంజి, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, బోలుమల్ల సుమన్, కోట రాజేందర్, సొగల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ప్రభుత్వం ఏక మొత్తంలో చెల్లించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మార్చి నెల 2024 నుండి యిప్పటివరకు రిటైర్డు అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి కేవలం 2024 ఆగస్టు నెల వరకు రిటైర్డ్ అయిన వారికి ఒక్కొక్కరికి ఒక గ్రాట్యూటి పద్దు పదహారు లక్షలు మాత్రమే అందినాయని రిటైర్డు టీచర్ కొండపలుకుల నర్సింగరావు తెలిపారు. ఎప్పటి కప్పుడు రిటైర్డ్ అయిన వారి బకాయిలు వెంటనే చెల్లిస్తే ప్రభుత్వం మీద భారం పడేది కాదన్నారు. అట్లే రిటైర్డ్ వారికి బాధలు తప్పేవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలు అందకుండానే వివిధ కారణాలతో ఇప్పటి వరకు 74 మంది మిత్రులు చనిపోయారన్నారు. యిప్పటికైన ప్రభుత్వం రిటైర్డ్ అయిన వారి బాధలు అర్ధం చేసుకొని, న్యాయంగా అందాల్సిన బకాయిలన్ని ఏక మొత్తంలో వెంటనే విడుదల చేయాలని నర్సింగరావు ప్రభుత్వాన్ని కోరారు.

## లోక కళ్యాణార్థం గాయత్రి మహాయజ్ఞం

**సూర్య జగిత్యాల అర్బన్**



మాస పౌర్ణమి మంగళవారం సందర్భంగా జగిత్యాల లోని గాయత్రి జ్ఞాన మందిర్ యందు గాయత్రి మహా యజ్ఞము మృత్యుంజయ హోమం గురూజీ కాసం అశోక్ గుప్త పర్యవేక్షణలో కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంన నిర్వ హించారు. ఇట్టి 11 జంటలతో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పుట్టబత్తిన శంకర్, చింత శ్రీనివాస్, బొద్దున రాంగోపాల్, ఎలగందుల భూమన్న, పోచమల్ల సంపత్ రంగ శంకర్ మంచు గంగారాం గడ్డమీది గంగారం పోరండ్ల ఎలగందుల రాజు, లంబ తిరుపతి, కొమురవెల్లి లక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 4 ఫిబ్రవరి 2026



# ఉత్సాహంగా రంగుల హోలీ సంబరాలు

**- రంగులు చల్లుకున్న చిన్నాపెద్ద - వీధుల్లో సందడి చేసిన యువత**

**సూర్య, జూలపల్లి.**
వసంతకాలవు రాకను చాటుతూ ప్రకృతి పులకించే వేళ వచ్చే రంగుల పండుగ హోలీ సంబరాలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. చిన్నా పెద్ద, ఆడ మగ,వయో భేదం తేడా లేకుండా రాజకీయ జెండాలు పక్కన పెట్టి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబరాల్లో మునిగి తేలారు. సోమవారం రాత్రి కామదహనంతో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.



పిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.వీధుల్లో యువకులు రంగులతో హంగామా చేశారు. మహిళలు ఒకరిపై ఒకరు రంగునీళ్లు కుమ్మరించుకొని ఉత్సాహంగా పండు గలో పాల్గొన్నారు.రంగుల వేడుక అనంతరం మధ్యాహ్నం చెరువులు,బావుల వద్ద స్నానాలు చేసి ఆనందాలు పంచుకున్నారు. హోలీ సంద ర్భంగా మండల కేంద్రానికి చెందిన శివాజీ యూత్ సభ్యులు పోలీసులకు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సనత్ కుమార్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించడమే హోలీ పండుగ సందేశం అని యువత వ్యసనాలు వదిలి లక్ష్యంపై గురి పెట్టి భవిష్యత్తు రంగులమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## గాంధీనగర్ లో ఘనంగా హోలీ సంబరాలు

**సూర్య, సుల్తానాబాద్**



హోలీ పండుగను పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యం లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకల్లో పాల్గొని ఒకరికి ఒకరు రంగులు పూసుకు ంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆర్కెస్ట్రా నిర్వాహకులు వివిధ పాటలతో నృత్యాలతో గాంధీనగర్ కాలనీ వాసులను అలరించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదవ వార్డు గాంధీనగర్లో హోలీ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో సంతోషంగా ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఎల్లప్పుడూ సంతోషంగా హాయిగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున దేవస్థానం డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ, దూడం శంకరయ్య, చింతల రాజు, రాజయ్య, మేడి శ్రీనివాస్, చిలుమోజు వీరాచారి, కాసర్ల రాజమౌళి, అంతటి సాగర్, అంతటి లక్ష్మణ్, పల్ల సురేష్, సామల రాజేంద్రప్రసాద్, మేడి శ్రీధర్ ,దేవరకొండ మణిదీప్, బొమ్మ సాయి, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించిన డీసీపీ

**-పుష్కరాలకు వచ్చే భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు**
**- పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

**సూర్య-గోదావరిఖని:**



రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టడంలో భాగంగా మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు ఇక్కడి గోదావరి పుష్కర ఘాట్లను పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించారు. అంతర్గాం పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్, గోలివాడ, గోదావరిఖని పట్టణానికి సమీపంలోని గోదావరి పుష్కర ఘాట్ లను డీసీపీ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లపై సమీక్షించారు. పుష్కరాల సందర్భంగా గోదావరి తీరానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని చెప్పిన డీసీపీ, ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, బ్యారికేడింగ్, సీసీ కెమెరాల పనితీరు, లైటింగ్ సౌకర్యం, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ మళ్లింపులపై సవివరంగా సమీక్షించారు. ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, చిన్నారులు సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కంట్రోల్ రూమ్ ఏర్పాటు, ఘాట్ పరిసరాల్లో పారిశుధ్యం, తగిన పోలీస్ బందోబస్తు కల్పించాలని స్థానిక పోలీసు అధికారులకు ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించి, భక్తులు ప్రశాంత వాతావరణంలో పుష్కర ఘాట్లను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని డీసీపీ స్పష్టం చేశారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, అంతర్గాం ఎస్ఐ వెంకట్ ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**- రంగుల కేళిలో మునిగితేలిన జనం.. మిన్నంటిన ఉత్సాహం**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**
జిల్లా వ్యాప్తంగా రంగుల పండుగ హోలీ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. 'హోలీ హై' అంటూ చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగుల ప్రపంచంలో విహరించారు. వసంత కాలానికి స్వాగతం పలుకుతూ సాగిన ఈ వేడుకలతో పట్టణ, గ్రామ వీధులన్నీ రంగులమయంగా మారాయి. ఉదయం నుంచే పిల్లలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా రోడ్లపైకి వచ్చి ఒకరిపై ఒకరు రంగులు



చల్లుకుంటూ పండుగ జరుపుకున్నారు. యువత డీజే పాటల హోరు మధ్య నృత్యాలు చేస్తూ, కేరింతలు కొడుతూ సందడి చేశారు. చర్మానికి హాని కలిగించే రసాయన రంగులకు దూరంగా ఉంటూ, ప్రకృతి సిద్ధమైన మరియు రసాయన రహిత రంగులతో పండుగ జరుపుకోవడానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. దీనివల్ల అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం రెండూ సురక్షితంగా ఉన్నాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.కాగా, తిథి ప్రభావం, స్థానిక ఆచారాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో మంగళవారం హోలీ జరుపుకోగా, మరికొన్ని ప్రాంతాల్లో బుధవారం వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. దీంతో జిల్లాలో వరుసగా రెండో రోజు కూడా పండుగ వాతావరణం కొనసాగనుంది.





## హోలీ వేడుకలలో మహిళలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్, రామగిరి మండలాల్లో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు గుండారం, పేరా పల్లి, రొంపి కుంట, జూలపల్లి, పెంచికల్ పేట, సిద్ది పల్లె, రాజాపూర్, గొల్లపల్లి, సుందిళ్ల, ముత్యాల, జల్లారం, పెద్దంపేట, బేగంపేట, నాగేపల్లి ,కలవచర్ల, రత్నాపూర్ ,సెంటినరీ కాలనీ పన్నూరు, సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్, ఏపిఏ డివిజన్ లలో, తదితర గ్రామాల్లో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో చిన్నారులు, పెద్దలు రంగుల్లో మునిగితేలారు . అలాగే చాలా గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు హోలీ వేడుకల్లో పాల్గొని రంగులను పూసుకోవడం జరిగింది. హోలీ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమాన్ పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్, రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ తిరగడం జరిగింది. ఈ వేడుకల్లో మాజీ ఎంపిటిసి భూక్యా ఆశా కుమారి, మహిళలు, పాల్గొన్నారు.

## 'ఖని' లో ఘనంగా కామదహన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని తిరుమల్ నగర్ సెంటర్లో సోమవారం రాత్రి ఆటో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుంబాల గోపాల్ ఆధ్వర్యంలో కామదహనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో కోలాహలంగా జరిగిన ఈ వేడుకలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఐకమత్యంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ పురాణాల్లో పేర్కొన్న విధంగా మన్మధుడు పరమశివుని ధ్యానాన్ని భంగం చేయడానికి ప్రయత్నించగా, కోపోద్రిక్తుడైన పరమేశ్వరుడు తన మూడో కన్ను తెరిచి మన్మధుడిని భస్మం చేశాడని వివరించారు. అనంతరం రతి దేవి ప్రార్థనలతో పరమేశ్వరుడు ప్రసన్నుడై మన్మధుడికి జీవం ప్రసాదించాడని తెలిపారు. అసంబద్ధమైన కోరికలను అదుపులో పెట్టుకోకపోతే అనర్థాలు సంభవిస్తాయని 'కామదహనం' ద్వారా సమాజానికి సందేశం ఇస్తుందని అన్నారు. ఫాల్గుణ పౌర్ణమికి ముందు రోజు హిందువులు ఈ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు.53వ డివిజన్ కార్పొరేటర్ గట్ల రమేష్ మాట్లాడుతూ అహంకారం, ఈర్ష్య, ద్వేషం వంటి దుర్గుణాలను తుదముట్టించి, కోరికలను నియంత్రించుకున్నవారే సమాజంలో ఉత్తమ జీవనాన్ని కొనసాగించగలరని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కుంబాల గోపాల్, మెతుకు దేవరాజు, ఐలయ్య, జనగామ సాగర్, బొడిగ చంద్రశేఖర్, రాజోజుల బ్రహ్మాచారి, ముదతనపల్లి సంతోష్, క్యాతం శంకర్, కుంభాల రాజు, కొమ్మల స్వామి నారాయణ, పెద్దపల్లి మల్లేష్, సాయి, కిష్టయ్య రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల అనంతరం భిన్న రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు ఒక వేదికపైకి చేరి ఐకమత్యంగా కామదహనం వేడుకల్లో పాల్గొనడం హర్షణీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# అయ్యా రేవంత్ రెడ్డి గారు హ్యాపీ హోలీ...

**- మాకెందుకీ రక్త కేళి... - ఓట్లేసిన పాపనికి రక్తం కళ్ళ చూస్తారా...**

**- మొహంపై రంగు చల్లుకుని రహదారిపై వినూత్న నిరసన - డబుల్ రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం వీడండి**

**- నడి రోడ్డు పై నిరసన తెలిపిన ముత్యాల జగన్ రెడ్డి**

**సూర్య గన్నేరువరం**

హ్యాపీ హోలీ అంటూ రంగుల పండుగ జరుపుకుంటున్న పాలకులు,గన్నేరువరం మండలంలో డబుల్ రోడ్డు పై రక్త హోలీ జరుగుతుందని, రోడ్డు పై కూర్చొని మొహం పై రంగు చల్లుకుని హోలీ పండుగ సందర్భంగా వినూత్న నిరసన తెలిపారు బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గుండ్లపల్లి – పొత్తూరు రహదారి దుస్థితిని నిరసిస్తూ నడి రోడ్డుపై ఆందోళనకు దిగిన ఆయన, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న ఈ డబుల్ రోడ్డు కోసం దశాబ్దాలుగా ప్రజలు వేచిచూస్తున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో హామీలు... ప్రతి ప్రభుత్వంలో శంకుస్థాపనలు... కానీ ప్రజలకు మాత్రం గాయాలు, ప్రమాదాలే మిగిలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.



గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 71 కోట్ల రూపాయల జి.ఓ. తీసుకొచ్చి శంకుస్థాపన చేసి ప్రచారంతో సరిపెట్టుకుందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే “100 రోజుల్లో రోడ్డు నిర్మిస్తా” అని హామీ ఇచ్చి, ఉన్న రహదారినే చెడగొట్టి కంకర పోసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. నిత్యం ఆ కంకర రాళ్లు ఎగిరిపడి చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని. తన మొఖంపై ఉన్న హోలీ రంగులా ప్రజల ముఖాల పై రక్తపు మచ్చలు పడుతున్నాయి. ఓట్లేసిన పాపానికి ప్రజలు రక్తం కళ్లతో చూడాలా?” అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వర్షా కాలం వస్తే మండలం మొత్తం జలదిగ్బంధనానికి గురవుతుందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ రహదారి కేవలం అసౌకర్యం కాదు– ఇది ప్రాణహాని అని, ప్రతి రోజు ప్రమాదాల అంచున ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల ప్రాణాలు కూడా విలువైనవేనని, వెంటనే రహదారి నిర్మాణం ప్రారంభించకపోతే ప్రజల ఆగ్రహం గతం కంటే ఎక్కువ చూడాల్సి వస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## రాకేష్ రెడ్డికి జాతీయ స్థాయి ‘ఉత్తమ డిఫెండర్’ అవార్డు

**సూర్య, హుజురాబాద్**



సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్తమ సేవలందిస్తున్న హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ వాసి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆరె రాకేష్ రెడ్డికి జాతీయ స్థాయి ఉత్తమ డిఫెండర్ అవార్డు లభించింది. యువ నేతాజీ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అత్యధిక సార్లు రక్తదానం చేయడం, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆరె రాకేష్ రెడ్డి కి జాతీయ స్థాయి ఉత్తమ డిఫెండర్ అవార్డును ప్రముఖ పాన్ ఇండియా సంస్థ ప్రకటించింది. ఈ నెల 8న హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ ఆడిటోరియంలో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ప్రముఖ సినీనటి ఆమనిలు అవార్డును అందించనున్నారు. రాకేష్ రెడ్డికి అవార్డు రావడం పట్ల విద్యాభిమానులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

**- వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు నిరంతరం అనేక రకాల సేవలు చేస్తున్నారని వారు ఎలాంటి వేతనం లేకుండా సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారని వారిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా వార్డు సభ్యులు ఈ వేతనం సమస్యను కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వార్డు సభ్యులకు న్యాయం చేయాలని గౌరవ వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు.

## శిశు మందిర్‌లో ఘనంగా హోలీక పౌర్ణమి యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో హోలీ సందర్భంగా హోలీకా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కార్య దర్శి కోల అన్నా రెడ్డి, తణుకు మహేష్–శైలజ, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్ యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు.హోలీ పండుగ మన జీవి తంలో ఆనందం, ప్రేమ, స్నేహం మరియు ఐక్యతను పెంపొందించే పవి త్రమైన పండుగ అని రంగుల ద్వారా మన సులు కలిసే రోజు ఇదే అని పండగ విశిష్టతను పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## హోలీ వేడుకలలో పాల్గొన్న అనుమల్ల చంద్రమౌళి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో హోలీ వేడుకలలో కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకు లు బిజెపి జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి కార్పొరేటర్ వాసాల రమేష్‌తో కలిసి హోలీ వేడుకలలో పాల్గొన్నారు. కొత్తపల్లి పట్టణంలో ప్రతి ఒక్కరు హోలీ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు.

## చంద్రగ్రహణం అనంతరం తెరుచుకున్న దేవాలయాలు

**సూర్య, హుజురాబాద్**

చంద్రగ్రహణం అనంతరం మంగళవారం సాయంత్రం హుజురాబాద్ పట్టణంలోని రామాలయం, క్రిష్ణాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, అయ్యప్ప స్వామి దేవాలయాలు తెరుచుకున్నాయి. ఫాల్గుణ మాసం పౌర్ణమి తిథి మంగళవారం రోజున చంద్రగ్రహణం ఏర్పడడంతో ఉదయం రోజు వారి పూజల అనంతరం తొమ్మిది గంటలకు దేవాలయాలన్ని వేద పండితులు మూసివేశారు. సాయంత్రం చంద్రగ్రహణం పూర్తయిన తర్వాత దేవాలయాలను తెరిచి సంప్రోక్షణ చేసిన అనంతరం అభిషేకాలు నిర్వహించినట్లు రామాలయ అర్చకులు శ్రీధరాచార్యులు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

**- ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు**

**- ఎస్ఈ వి గంగాధర్ కరీంనగర్ సర్కిల్**

**సూర్య కరీంనగర్**



పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీ ఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. సర్కిల్ పరిధిలో ఇప్ప టి వరకు విద్యుత్ కనెక్షన్ లేని అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నామని తెలి పారు.ఇప్పటివరకు 105 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు మంజూ రు చేశామని ఎస్ఈ వి గంగాధర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత వైరింగ్,ఇతర సదుపాయాలు వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయని ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు. చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ–స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహద పడుతుందని తెలిపారు.విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతు న్నారని వి గంగాధర్ ఎస్ఈ కరీంనగర్ తెలిపారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల హోలీ సంబురాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రేకుర్తి శాఖ దగ్గర హోలీ పండుగను మేనేజర్లు, ఆఫీసర్లు, సిబ్బంది కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగుల హోలీతో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సోదర భావం, ఐక్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ జలంధర్ రెడ్డి, సీనియర్ మేనేజర్ రమణ రెడ్డి, యూనియన్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మెరుగు ప్రవీణ్, కళ్యాణ్, కిరణ్, ప్రశాంత్, తిరుపతి, శేఖర్, బంగారు బాబు, అశోక్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు హోలీ పండుగ సంతోషం, స్నేహం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య పరస్పర అవగాహన, సమన్వయం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ హోలీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## వారాహి వాకర్స్ గ్రూప్ హోలీ సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో వారాహి వాకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. సభ్యులు రంగులు చల్లుకుంటూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐక్యతను చాటారు.

## బీజేపీ కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్‌కి మేయర్ పరామర్శ

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ బీజేపీ జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్‌కు కాలుకు గాయం అయిందని తెలిసి వెంటనే హరీష్ ఇంటికి వచ్చి పరామర్శించారు.అదేవిధంగా వచ్చినా నాయకులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీదర్ రెడ్డి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**- విజేతలకు బహుమతులు ప్రధానం**

**- క్రీడలలో గెలుపు ఓటమి సహజం**

**- జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ,మై భారత్ మరియు స్పోర్ట్స్ క్లబ్–పర్లపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు (కబడ్డీ,వాలీబాల్,చెస్,క్యారమ్,షాట్ పుట్) ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలకు,జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు, సర్పంచ్ సూరం స్వప్న–మహేందర్ రెడ్డి గొట్టిముక్కల సంపత్ రెడ్డి బహుమతులు అందజేశారు.వాలీబాల్ ప్రథమ బహుమతి పర్లపల్లి,ద్వితీయ బహుమతి కోదురుపాక, కబడ్డీ మొదటి బహుమతి పర్లపల్లి,ద్వితీయ బహుమతి మొలంగూర్... షాట్ పుట్ మొదటి బహుమతి అవినాష్ (చెంజర్ల), రన్నింగ్ మొదటి బహుమతి అఖిల్ (నల్గొండ), చెస్ మొదటి బహుమతి వంశీ (కేశపట్నం) సాధించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ సభ్యులు కర్రె నాని, దూలం సురేష్ క్రీడాకారులు రంజిత్ గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి డోలోత్సవం

**- గోవింద నామ స్మరణతో మార్మోగిన బ్రహ్మ పుష్కరిణి - వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**సూర్య ధర్మపురి:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ యోగ నరసింహస్వామి డోలోత్సవ కార్యక్రమాన్ని దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, దేవస్థానం కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి సాయంత్రం వరకు నిర్వహించాల్సిన డోలోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చంద్రగ్రహణం ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి ఆలయంలో స్వామివారికి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం నుండి బయలుదేరిన స్వామి వారి సేవ మంగళ హారతులతో మహిళలు వెంట రాగా బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) లోని భోగమండపంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ఊయలలో స్వామివారిని ఆసీనులను చేసి డోలోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .భక్తులు చేస్తున్న గోవింద గోవిందా నామస్మరణలతో బ్రహ్మ పుష్కరిణి పులకించిపోయింది. అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని దేవాస్థానముకు తీసుకువచ్చారు. చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు దేవస్థానాన్ని మూసివేసి వేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం దేవాలయాన్ని తెరవనున్నట్లు తెలిపారు.





# పోలీస్ కార్యాలయంలో అంబరాన్నంటిన హోలీ సంబురాలు

**- స్టెప్పులతో ఉత్సాహం నింపిన సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి. గీతే**

**- జిల్లా ప్రజలకు, పోలీసు కుటుంబాలకి ఎస్పీ శుభాకాంక్షలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో రంగుల పండుగ హోలీ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావ రణంలో జరిగాయి. నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు అధికారులకు, సిబ్బందికి ఈ వేడుకలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని అందించాయి. జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులంతా పాల్గొని ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పోలీస్ బాస్ గా ఎప్పుడూ గంభీరంగా ఉండే జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే సిబ్బందితో కలిసి ఆడిపాడారు. హోలీ పాటలకు అధికారులతో కలిసి ఆయన స్వయంగా స్టెప్పులు వేసి సిబ్బందిలో జోష్ నింపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఈ సంబురాల్లో పోలీసులంతా వయసు, హోదా తారతమ్యాలు లేకుండా ఆనందంగా గడిపారు.

### ఐక్యతకు ప్రతీక హోలీ

**- ఎస్పీ మహేష్ బి. గీతే**

ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ మహేష్ బి. గీతే ప్రత్యేకంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వసంత రుతువుకు స్వాగతం పలుకుతూ జరుపుకునే ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆయన ఆకాంక్షించారు. పోలీసు కుటుంబంలో పరస్పర స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా, వారిలో పని ఒత్తిడిని తగ్గించేందుకే ఈ వేడుకలను ఇక్కడ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో డీఎస్పీ నాగేంద్రచారి, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలతో పాటు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# 'ఖని' జీఎం కాలనీలో విషాదం

**- కుటుంబాన్ని వెంటాడిన దురదృష్టం - ఆన్‌లైన్ లోన్ల ఒత్తిడితో యువకుడి ఆత్మహత్య**

**సూర్య-గోదావరిఖని:** పట్టణంలోని జీఎం కాలనీలో చోటుచేసుకున్న యువకుడి ఆత్మహత్య స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆర్థిక ఇబ్బందులు, ఆన్‌లైన్ లోన్ల ఒత్తిడిని తట్టుకోలేక మిగనబోయిన భార్గవ్ (28) తన నివాసంలో మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం, భార్గవ్ తండ్రి గణేష్ గతంలో మరణించడంతో పెద్ద కుమారుడికి సింగరేణి సంస్థలో అనుకూల నియామకంతో ఉద్యోగం లభించింది. అయితే అతను బొగ్గు గని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం అదే ఉద్యోగం భార్గవ్‌కు వచ్చింది. గత రెండు సంవత్సరాలుగా సింగరేణి ఉద్యోగానికి సంబంధించిన విధులు నిర్వర్తించలేక ఇంటి వద్దనే ఉంటున్న భార్గవ్, కుటుంబ పోషణ కోసం అప్పులు చేసినట్లు తెలుస్తోంది. అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. ఈ క్రమంలో ఆన్‌లైన్ లోన్ల ఒత్తిడి కూడా అతనిపై ప్రభావం చూపినట్లు సమాచారం. తన నివాసంలో ఇనుప రాడుకు ఉరివేసుకుని భార్గవ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి మిగనబోయిన స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే కుటుంబంలో తండ్రి, అన్నను కోల్పోయిన తల్లి, ఇప్పుడు చిన్న కుమారుడిని కూడా కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. మృతుడి తల్లి రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. వరుస విషాదాలతో ఆ కుటుంబాన్ని వెంటాడిన దురదృష్టంపై ప్రాంత ప్రజలు తీవ్రంగా విచారం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.





## కొండగట్టు అంజన్న ఆలయంమూసివేత

**సూర్య మల్యాల**

చంద్రగ్రహణం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయు స్వామి ఆలయ ప్రధాన ద్వారానికి ఆలయ అధికారులు అర్చకుల సమ క్షంలో మంగళవారం ఉదయం 7 . గంటలకు తలుపులు మూసి వేశారు తిరిగి గ్రహణం అనంతరం బుధవారం ఉదయం సుప్రభాతంతో ఆలయ తలుపులు తెరిచి పుణ్యావాచనం సంప్రోక్షణ తిరుమంజనము ఆరాధన అనంతరం 7 గంటల నుంచి యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శించుకోవచ్చు అని ఆలయ అధికారులు తెలిపారు

## వేములవాడలో 'శునక' గండం

**- వీధుల్లో రక్తం చిందిస్తున్న కుక్కలు**

**- 25 మందిపై కుక్కల దాడి**



**సూర్య, వేములవాడ** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పుణ్యక్షేత్రంలో వీధి కుక్కలు ఒక్కసారిగా రెచ్చి పోయాయి. సోమవారం సాయంత్రం నుండి మంగళవారం ఉదయం వరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కుక్కలు జరిపిన దాడుల్లో సుమారు 25 మందికి పైగా స్థానికులు, భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పట్టణంలోని 22వ వార్డుతో పాటు బద్ది పోచమ్మ వీధి, అర్బన్ కాలనీ, సుభాష్ నగర్ ఏరియా, ధోబి ఘాట్, మార్కెట్ ఏరియాలలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ పాద చారులు, చిన్నారులపై విరుచుకుపడ్డాయి. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పప్పుల మమత అజయ్ తక్షణమే స్పందించారు. గాయపడిన వారిని స్వయంగా ఆటోలో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ కూడా ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి ఈ విషయం తెలియజేయగా, సమస్య తీవ్రతను గుర్తించిన మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఇప్పటికే పట్టణంలో కుక్కలను పట్టుకునే ప్రక్రియ ప్రారంభ మైంది.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. ప్రజలు తమ పిల్లలను బయటకు పంపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అనుమానా స్పదంగా తిరిగే కుక్కల గురించి వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.

## డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా హోలీ వేడుకలు

**సూర్య కరీంనగర్**



భగత్‌నగర్‌లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో డివిజన్ ప్రజలు భారీగా పాల్గొని ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ రావు కార్యాలయం ముందు హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. సంగీతం, నృత్యాలతో ప్రాంగణం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ హోలీ అనేది ఆనందం, ఐక్యతకు ప్రతీక. మన మధ్య ఉన్న విభేదాలను మరిచి అందరూ కలిసికట్టుగా జరుపుకునే పండుగ ఇది. రంగులు మన జీవితాల్లో సంతో షాన్ని, కొత్త ఆశలను నింపుతాయి. సమాజంలో సఖ్యత, సౌభ్రా తృత్వం పెంపొందించేందుకు హోలీ వంటి పండుగలు ఎంతో అవసరం అని తెలి పారు. అలాగే ప్రజలు హోలీ పండుగను సురక్షితంగా, బాధ్యతతో జరుపు కోవాలని, ఇతరులకు అసౌకర్యం కలగకుండా ఆనందాన్ని పంచు కోవాలని సూచించారు. ఈ హోలీ వేడుకల్లో చిన్నారులు సైతం పాల్గొని సందడి చేశారు.

# పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా కృషి

## - సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం, కలవచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామస్తుల ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామ పరిధిలోని వివిధ కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించే దిశగా యంత్రాంగం వేగంగా పని చేస్తుంది. గత కొంతకాలంగా శాంతినగర్ కాలనీలోని డ్రైనేజీ కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని, సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆదేశాల మేరకు సిబ్బంది కాలువల్లోని పూడికను పూర్తిగా తొలగించారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేయడంతో పాటు, దోమల వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ప్రశాంతినగర్ కాలనీలోని కాలువ గట్ల వెంబడి పిచ్చి మొక్కలు, పొదలు విపరీతంగా పెరగడంతో పాములు, ఇతర కీటకాల భయం నెలకొనగా...ఈ క్రమంలో పంచాయతీ నిధులతో కాలువ పరిసరాల్లో 'జంగల్ కటింగ్' పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ఎక్కడ నీరు నిలవకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ శారద కుమారస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.




# మతిస్థిమితం లేని యువకుడు చెరువులో పడి మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కోమటిపల్లికి గ్రామానికి చెందిన ధరణి నవీన్18 అనే యువకుడు ప్రమాదావషాత్తు చెరువులో పడి మృతి చెందదని మంగళవారం ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.అయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఆ యువకునికి మతిస్థిమితం లేక పోవడంతో ఇంటివద్దనే ఉంటు జీవనం కొనసాగిస్తున్నాడు.యువకుని తండ్రి 11 సంవత్సరాల క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందడంతో తల్లి సాయవ్వ కుమారున్ని చూసుకుంటు కుటుంబాన్ని నడిపిస్తుంది.సాయవ్వ సోమవారం సాయంత్రం పనిపై కామారెడ్డికి వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటలకు వచ్చే సరికి తన కొడుకు ఇంట్లో కనిపించక పోవడంతో చుట్టు పక్కల వెతికిన ఆచూకి దొరక లేదు.మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో కోమటిపల్లి చెరువు కట్టపై చెప్పులు కనబడినట్టు అదే గ్రామానికి చెందిన గంపల తిరుపతి చెప్పడంతో వెళ్లి చూడగా చెప్పులు గుర్తించి చెరువులో వెతుకగా తన కొడుకు శవం లభించిందని తన కొడుకు మతిస్థిమితం లేక కాలకృత్యాలు తీర్చుకొనుటకు చెరువులోకి వెళ్లి కాలుజారి మృతి చెందదని తల్లి సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమన్నారు.

## నియోజకవర్గం లో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న మామిడి రైతులకు

# ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

## - కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్.

**సూర్య కోరుట్ల రూరల్**

ఇటీవల అకాల గాలి వర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న మామిడి తదితర పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరి హారం చెల్లించి రైతులను అన్ని విధాలుగా ఆదుకో వాలని కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆదివారం కోరుట్ల నియోజకవర్గంలోని పలు మండలాలలో పర్యటించి అకాల గాలి వర్షాలతో దెబ్బతిన్న పంటలను అలాగే రైతులతో కలిసి పర్యవేక్షించారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు జరగడం చాలా దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి కష్ట కాలంలో రైతులకు వెన్నంటి నేనున్నానని భరోసా కల్పించేం దుకు తక్షణమే రైతుకి నష్టపరిహారం చెల్లించి చేదోడు వాదోడుగా నిలవా లని హితవు పలికారు, లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అలాగే మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రకటించిన ఏదైతే రైతుబంధు, రైతులకు తక్షణం నిధులు విడుదల చేయాలని ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకు లు ఎండి రఫీ ఉద్దీన్, కొక్కుల మహదేవ్, ఎండి నదీమ్ ఇబ్రహీంపట్నం మండల్ టిడిపి నాయకులు గుజ్జుల రమేష్, మాధవరెడ్డి,



మారుతి, గంగారం అలాగే నష్టపోయిన రైతులు భూమగంగారం, మక్కెర వేణుగో పాల్, ఎం శ్రీనివాస్, ఏ చిన్నయ్య,మహేష్,వెంకటేష్, నరేష్, సత్తన్న, శ్రీనివాస్, శేఖర్, ఏ లక్ష్మి, రాజవ్వ, పత్తిరెడ్డి, నరసయ్య, గంగారం,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోరా?

**- శ్రీధర్ రావు**

**సూర్య తంగళ్లపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ రైతుల కోసం పట్టించుకోరా అని బిజెపి తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. కాలేశ్వరం 11వ కాల్వ పనులు పూర్తి చేయాలని మండల కేంద్రంలో రైతులు చేస్తున్న నిరాహార దీక్షకు మంగళవారం బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ..రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. 11వ కాలువ పనులు పూర్తి చేసి మండలంలోని రైతుల పంట పొలాలకు నీళ్లు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు జిందం సంతోష్, ఇటికల మహేష్ రైతులు మిట్టపల్లి రామిరెడ్డి, మేకల సురేష్, మిట్టపల్లి మల్లారెడ్డి, నాగుసాని రాములు, పెంటల ముత్తయ్య, ఏరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హోలీ సంబరాలు

**సూర్య రుద్రంగి**

హోలీ పండగను పురస్క రించుకొని రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన గ్రామం లో చిన్నారులు, యువకు లు, ప్రజాప్రతినిధులు మంగళవారం రంగులతో హోలీ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుండే చిన్నా రులు, యువకులు రంగులను వేసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

# ఘనంగా హోలీ రంగుల కేళి సంబరాలు...

**- ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ...**
**గల్లీ గల్లీనా వాహనాలపై కేరింతలతో సందడి చేసిన యువత**

**సూర్య, ముస్తాబాద్**

మండలంతో పాటు పలు గ్రామంలో రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ వేడుకలను ఘనంగా జరిగాయి.యువత,పిల్లలు,పెద్దలు అన్న తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ,పూస్తూ ఆనందంగా రంగుల కేళిలో పాల్గొన్నారు.గల్లీ గల్లీనా వాహనాలపై కేరింతలతో తిరుగుతూ యువకులు పండుగ సందడిని మరింత ఉత్సాహంగా మార్చారు.ఇళ్ల ముందూ,దుకాణాల దగ్గరా రంగుల సందడి కనిపించింది.పాత విభేదాలను పక్కనబెట్టి స్నేహభావంతో అందరూ కలిసి హోలీ రంగుల కేళి పండగను ఆనందంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సంబరాలు ప్రశాంతంగా ముగిశాయి.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై సీఎం సమీక్షా సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలుపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొని జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, కార్యక్రమాల సమన్వయం, లక్ష్యాల సాధనపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు.

# హోలీ... ఆనందకేళి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్కడ చూసినా రంగులు చల్లుకుంటూ చిన్న, పెద్దలు సందడి చేశారు. ఆనందంతో కేరింతలు వేశారు. దీనితో వీధులు అన్ని రంగులమయం అయ్యాయి.

# ఉత్సాహంగా హోలీ వేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో హోలీ వేడుకలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హోలీ పర్వదినాన్ని సాంప్రదాయబద్ధంగా రంగులు చల్లుకుంటూ వేడుకగా జరుపుకున్నారు బ్రదర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద వందలాది మంది యువతీ యువకులు చిన్నారులు చేరుకొని సందడి చేశారు నిర్వాహకులు ఉచితంగా రంగులు ఇవ్వడమే కాకుండా స్పింకర్లతో వర్షాన్ని తలపించే విధంగా వేదిక ఏర్పాటు చేయడంతో వర్షం నీటికిందా తడుస్తూ హుషారైన డీజే పాటలకు యువతీ యువకులు చిన్నారులు ఆనందంగా నృత్యాలు చేశారు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్ తో పాటు సీఐ రామకృష్ణ యువతీ యువకులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# రొంపికుంటలో ఘనంగా ఇఫ్తార్ విందు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని రొంపికుంట గ్రామ మజీద్ లో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మెహరాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విందు స్థానికంగా ఐక్యత, సహనానికి ప్రతీకగా నిలుస్తోంది. మంగళవారం జరిగిన ఇఫ్తార్ కార్యక్రమానికి రొంపికుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు జమీరుల్లా ఖాన్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

# మా వృద్ధాశ్రమం " వృద్ధులతో హోలీ సంబరాలు

**- వృద్ధులతో మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధు లందరితో కలిసి మంగళ వారం హోలీ పండుగను ఆనందోత్సవాల నడుమ మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ జరుపుకున్నారు. అశేష అనుభవంతో నిండి పండిన వృద్ధులను హోలీ సంబరాలతో సంతోషపెట్టడానికి ఈ రంగుల హోలిని జరిపి వారి ఆనందాన్ని పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లుగారి నరసయ్య గౌడ్ అన్నారు. అందరి జీవితాలలో చేరగని సంతోషాన్ని సంతృప్తిని నింపే హోలీ పండుగగా నిలవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.